## డ్రైవింగ్ నేర్చుకునేందుకు వచ్చిన యువతికి వేధింపులు

### షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసిన యువతి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 12: కార్ డ్రైవింగ్ స్కూల్లో కామాంధుడు తిష్టవేశాడు. డ్రైవింగ్ నేర్చుకునేందుకు వెళ్లిన యువతి ఫోన్ నెంబర్ సేకరించి ఫోన్లు చేస్తూ.. అసభ్యకరమైన మెసేజుల్ని పంపేవాడు. షీ టీమ్స్ పోలీసులకు యువతి ఫిర్యాదు చేయగా.. కౌన్సిలింగ్ రమ్మంటూ కామాంధుడ్ని పిలిపించారు. కొంత కాలం తర్వాత మళ్లీ ఫోన్ చేయసాగాడతను. షీ టీమ్స్ సలహాతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధిత ఆ యువతి. పోలీసుల కథనం ప్రకారం.. నెల్లూరు జిల్లాకు చెందిన యువతి (28) చార్టెడ్ అకౌంటెంట్ పూర్తి చేసుకుని.. సీఏ కోర్సులు అభ్యసించేందుకు గతేడాది జులైలో నగరానికి వచ్చి వెంగళరావునగర్‌లోని ప్రైవేటు హాస్టల్లో నివాసం ఉంటుంది. కారు డ్రైవింగ్ నేర్చుకునేందుకు హాస్టల్ పక్కనే ఉన్న విజయ్ డ్రైవింగ్ స్కూల్లో 28 రోజుల కోర్సు లో చేరింది. ఆ డ్రైవింగ్ స్కూల్లో పనిచేసే జీవన్ అనే ఉద్యోగి ఆమె ఫోన్ నెంబర్ సేకరించాడు. యువతికి ఫోన్లు చేస్తూ అసభ్యకరమైన మెసేజుల్ని పంపేవాడు. దాంతో ఆ యువతి డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులకు చెప్పడంతో అతన్ని ఉద్యోగం నుంచి తొలగించారు. అయినప్పటికీ వేర్వేరు నెంబర్లతో అసభ్యకరమైన మెసేజుల్ని పంపిస్తూ వేధింపులకు గురిచేశాడు. గత డిసెంబర్ నెలలో షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేశారు. కౌన్సిలింగ్ కు రమ్మంటూ పోలీసుల నుంచి కామాంధుడికి పిలుపు రావడంతో పది రోజుల వరకు ఆమెకు ఫోన్ చేయలేదు. యువతికి మళ్లీ ఫోన్లు చేయడం.. మెసేజుల్ని పంపించాడు. అంతటితో ఆగక ఆమె ఉండే హాస్టల్ వద్దకు వచ్చి యువతిని వెంబడిస్తూ వేధింపులకు గురిచేశాడు షీ టీమ్స్ పోలీసుల సలహాతో బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింటు బాకారం, గోల్కొండ క్రాస్ రోడ్స్, హైదరాబాద్ వద్ద గల, ఇం.నెం.1-7-10, 1-7-10/A, 1-7-10/B, 1-7-10/C, 1-7-10/D కలిగిన 6,813 చ.గజాలు విస్తీర్ణం భూమి, దానిపై ప్రస్తుతమున్న కట్టడాలు కలిపి మరియు తదుపరి 1374 చ.గజాలు విస్తీర్ణం మరియు తదుపరి 1200 చ.గజాలు విస్తీర్ణం, మొత్తం 9387 చ.గజాలు విస్తీర్ణపు భూమిని కొనుగోలు చేయుటకు శ్రీ ఎన్.బాలక్రిష్ణ తండ్రి స్వర్గీయ ఎన్.టి.రామారావుతో అమ్మకం ఒప్పందం కుదుర్చుకోవాలని ఉద్దేశిస్తున్నారు. ఎవరేని సదరు ప్రతిపాదిత లావాదేవీకి ఏదేని అభ్యంతరం ఉన్నచో వారు ఈరోజు నుండి ఐదు రోజులలోగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మాత్రమే వారి వ్రాతపూర్వక అభ్యంతరాలను దాఖలు చేయవలెను. ఆతరువాత నా క్లయింట్ అమ్మకం లావాదేవీతో ముందుకు సాగుతారు. ఆతరువాత చేసిన ఏ అభ్యంతరాలకు నా క్లయింట్ కట్టుబడి ఉండరు.

**M/s. వి. శ్రీనివాస్, అడ్వకేట్స్**
ఇం.నెం.8-2-268/సి/10, రోడ్ నెం.3, అరోరా కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్

**బహిరంగ ప్రకటన**
**శ్రీమతి దేవరపల్లి రజిని గారికి గమనిక నిమిత్తం**
**(టాప్‌నాచ్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారంటార్)**
**(CIN: U74900TG2013PTC091387)**

1. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటార్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019 లోని రూల్ 7(1) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (క్రెడిటార్)తో నమోదైన మీ చిరునామా అనగా **శ్రీమతి దేవరపల్లి రజిని భర్త సత్యనాగ్ దినకర్ దేవరపల్లి,** ఫ్లాట్ నెం.ఎ 502, 5వ అంతస్తు, డ్రీమ్ హోమ్ హర్మాని, యూసుఫ్‌గూడ, హైదరాబాద్–500045కు డిమాండ్ నోటీస్ పంపబడినదని తెలియజేయడమైనది. సదరు నోటీస్ ''సదరు చిరునామాలో అలాంటి వ్యక్తి లేరు'' అని రిమార్క్‌తో బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది.
2. అందువల్ల శ్రీమతి దేవరపల్లి రజినికి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర డిమాండ్ నోటీస్ పంపినదని, దానిని IBC, 2016 క్రింద ప్రొవిజన్ల ప్రకారం ఇన్వోకేషన్ ఆఫ్ గ్యారంటీగా పరిగణించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**క్రెడిటార్ యొక్క అదనపు వివరాల కొరకు:** చీఫ్ మేనేజర్, SAM బ్రాంచ్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్, ఇమెయిల్: brmgr.1598@mahabank.co.in

**తేది:** 13-02-2025 | సం/- అధీకృత అధికారి
**ప్రదేశం:** హైదరాబాద్ | బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

# ఈ రొంపిలో ఇంకెన్ని మలుపులో..?!

- కోర్టు అనుమతితో నేడు పోలీసు కస్టడీకి మస్తాన్ సాయి
- డ్రగ్స్ మూలాలు, నగ్న వీడియోలపైనే ప్రధానంగా పోలీసుల ఫోకస్
- నార్సింగి డీఐ శ్రీనివాస్ ఐజీ కార్యాలయానికి అటాచ్‌పై రకరకాల ప్రచారం

సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/మణికొండ, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు తీసుకుంటూ సాగే డ్రగ్స్ పార్టీలు.. వందల కొద్దీ అమ్మాయిలు, మహిళల నగ్న వీడియోలు.. బూతు పురాణాలు.. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ఫిర్యాదులు.. వినేందుకే జుగుప్సాకరంగా తయారైన మస్తాన్ సాయి–లావణ్య వ్యవహారంలో ఇంకెన్ని మలుపులోనన్న చర్చ జరుగుతున్నది. ఇటీవల నార్సింగి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్–లావణ్య మధ్య జరిగిన ఆడియో సంభాషణ లీకవడం.. మంగళవారం ఆయన్ని ఉన్నతాధికారులు ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయడంతో అసలు ఈ కేసులో ఏం జరుగుతుందనే చర్చ ప్రధానంగా సాగుతున్నది. ఇప్పుడు అదికాస్తా అటు తిరిగి.. ఇటు తిరిగి.. పోలీసుల దాకా వచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం మస్తాన్‌సాయిని పోలీసులు కస్టడీకి తీసుకొని రెండు రోజుల పాటు విచారించనున్న నేపథ్యంలో ఇంకా ఎన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయి? ఇంకెంత మంది ఈ రొంపిలో పాత్రధారులుగా తేలనున్నారు? అనేవి ఆసక్తికరంగా మారాయి.

డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా పోలీసు శాఖ శాయశక్తులా కృషి చేస్తున్నది.. కఠినంగా వ్యవహరిస్తున్నది. అయినప్పటికీ చాపకింద నీరులా అది విస్తరిస్తుందనే ఆందోళన పెరుగుతూనే ఉంది. ఇందుకు ఇటీవల నార్సింగి పోలీస్ స్టేషన్‌లో లావణ్య చేసిన ఫిర్యాదులో మస్తాన్ సాయి అనే వ్యక్తి విచ్చలవిడిగా డ్రగ్స్ పార్టీలు నిర్వహించి వందలాది మంది మహిళల్ని ట్రాప్ చేశాడనే ఆరోపణ ఆందోళన కలిగించే పరిణామం. ఈ నేపథ్యంలో కేవలం ఈ ఫిర్యాదు కోణంలోనే కాదు.. డ్రగ్స్ మూలాలు, నగ్న వీడియోల నిగ్గు తేల్చాల్సిన గురుతర బాధ్యత పోలీసులపై పడింది. వాస్తవానికి లావణ్య, మస్తాన్ సాయి, ఇతరుల మధ్య గొడవలు ఎలా ఉన్నా.. పోలీసులు స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌ల ద్వారా డ్రగ్స్, సరఫరా ముఠా మూలాలు బయటికొచ్చి కట్టడి చేసేందుకు పోలీసులకు అస్త్రంలా పనికొస్తాయని అందరూ అనుకున్నారు. దీంతో పాటు నగ్నవీడియోలు నిజమైనవా? కావా? అనేది తేలుతుందని భావించారు. కానీ అంతకుముందే అనూహ్యంగా రెండు రోజుల కిందట నార్సింగి డీఐ శ్రీనివాస్‌ను ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయడంతో అసలేం జరుగుతుందనే చర్చ మొదలైంది. పలానా కారణంతో డీఐ శ్రీనివాస్ అటాచ్ జరిగిందనే స్పష్టత పోలీసుల నుంచి రాకపోవడంతో అనేక ప్రచారాలు తెరపైకి వచ్చాయి. గతంలో లావణ్య డ్రగ్స్ కేసులో దొరికినపుడు ఇన్వెస్టిగేషన్ అధికారిగా డీఐ శ్రీనివాస్ ఉన్నారు. దీంతో ఆ కేసుకు, తాజా పరిణామానికి ఏమైనా సంబంధం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు కొన్నిరోజుల కిందట బయటికొచ్చిన డీఐ శ్రీనివాస్–లావణ్య ఫోన్ సంభాషణ ఇందుకు దారి తీసిందా? అనే చర్చ కూడా ఉంది.

### మస్తాన్ కస్టడీతో లక్ష్యం నెరవేరేనా?

ఈ కేసులో ఎట్టకేలకు పోలీసుల వినతిని అనుమతించిన రాజేంద్రనగర్ కోర్టు రెండు రోజుల కస్టడీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. హార్డ్ డిస్క్‌ల్లో ఉన్న డ్రగ్స్ పార్టీలు, సరఫరాకు సంబంధించిన సమాచారంతో పాటు నగ్న వీడియోలపై స్పష్టత రావాల్సిన అవసరముందని పలువురు కోరుతున్నారు. ఎందుకంటే వందలాది మంది మహిళలకు సంబంధించిన వ్యవహారం కావడంతో పాటు విచ్చలవిడిగా డ్రగ్స్ పార్టీలకు కట్టడి వేసేందుకు కీలక సమాచారం ఏమైనా పోలీసులకు దొరుకుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇదేగాకుండా లావణ్య ఆరోపణలు నిజమైతే ఇంకెన్ని కొత్త పాత్రలు ఈ రొంపిలో కొత్తగా తెరపైకి రానున్నాయనేది కూడా చర్చనీయాంశమే.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### స్పెషల్ డ్రైవ్‌లో 20 కేసులు నమోదు

### రాచకొండ సీపీ, సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు హెచ్చరించారు. నిబంధనలను ఉల్లఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగ్గొడుతూ అక్రమంగా బ్లాక్‌మార్కెట్‌లో ఇసుకను విక్రయించే వారిపై నిఘా పెట్టి మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 20 కేసులు నమోదు చేశామని సీపీ తెలిపారు. భారీ భవనాలు, గృహాలు, రోడ్ల నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సరఫరా చేయాలని సూచించారు. అలాకాకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక అనేది సహజ సంపద అని నదుల్లో, ఏరుల్లో లభించే ఇసుకను ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని అనుమతులతో సేకరించాలని, అలా కాకుండా అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమంగా తరలించే వారిపై ఉక్కుపాద మోపుతామని, అందుకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు.ఇందులో భాగంగా ఎల్బీ నగర్‌లో ఐదు, మల్కాజిగిరి జోన్‌లో 10, భువనగిరి జోన్‌లో 5 కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను, అందులో ఉన్న రూ. 17.36 లక్షల విలువైన 915 టన్నుల ఇసుకను సీజ్ చేశామన్నారు.

బుధవారం సెయింట్ ఆన్స్ స్కూల్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్

## మిమ్మల్ని మీరు ఎలా కాపాడుకోవాలంటే..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): గోపాలపురంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సులో నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వారి శ్రేయస్సు, స్వీయ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో జరిగే పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ వారిని వారు రక్షించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. డ్రగ్స్, లింగ వివక్ష, సైబర్ నేరాలు, స్వీయ భద్రత, ఆరోగ్యం తదితర అంశాలపై వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ సమాజంలో ఎలా మెలగాలో తెలియజేశామని తెలిపారు. వీటితో పాటు ఆన్‌లైన్ భద్రత, సైబర్ బెదిరింపులను గుర్తించడం, జాగ్రత్తగా ఆన్‌లైన్ లావాదేవీలను ఎలా నిర్వహించాలో కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొనగా పాఠశాల యాజమాన్యంతో పాటు గోపాలపురం ఏసీపీ, ఎస్‌హెచ్ఓ పాల్గొన్నారు.

## సహోద్యోగినికి వేధింపులు.. యువకుడిపై కేసు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 12: తనతోపాటు పనిచేస్తున్న యువతిని.. ప్రేమించాలంటూ బెదిరిస్తున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. అమీర్‌పేటలోని హాస్టల్‌లో నివాసం ఉంటున్న యువతి(23) బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని ఓ ప్రైవేటు సంస్థలో మూడునెలలుగా ఉద్యోగం చేస్తున్నది. అదే సంస్థలో పనిచేస్తున్న మెట్టు విల్సన్ (23) అనే యువకుడు ఆమెను వెంటపడి వేధిస్తుండడంతో పాటు ప్రేమించాలంటూ ఒత్తిడి తీసుకువస్తున్నాడు. తనకు ఆసక్తి లేదని ఆమె చెప్పినా వినకుండా పలుమార్లు అమెవైపు చూస్తుండడంతో పాటు సోషల్ మీడియాలో రిక్వెస్ట్‌లు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అతడి వ్యవహారంపై సంస్థలో పనిచేస్తున్న మేనేజర్‌కు ఫిర్యాదు చేయగా విల్సన్‌ను మందలించాడు. అయినా పద్ధతి మార్చుకోకపోగా మరింత రెచ్చిపోయి.. ప్రేమిస్తున్నానంటూ అతడి ముందే చెప్పడంతో పాటు మేనేజర్ మీద దౌర్జన్యం చేసేందుకు యత్నించాడు. దీంతో తనను వేధిస్తున్న విల్సన్ మీద చర్యలు తీసుకోవాలంటూ బాధిత యువతి బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆటోలో బ్యాగ్ మరిచిపోతే.. పోలీసులు తెచ్చిచ్చారు

ఆటోలో మర్చిపాయిన బ్యాగ్‌తో వస్తువులను బాధితుడు చంద్రశేఖర్‌కు అందజేస్తున్న కుషాయిగూడ డీఐ వెంకటేశ్వర్లు, డీఎస్ఐ సునిల్ తదితరులు

చర్లపల్లి, ఫిబ్రవరి 12: ఆటోలో మర్చిపాయిన బ్యాగ్‌ను ప్రయాణికుడికి అందజేసి ఆటో డ్రైవర్‌ను అభినందించి నగదు అందజేసిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ డీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం కాప్రా సర్కిల్‌లో ఈసీఐఎల్ కమలానగర్‌లో నివాసముండే చంద్రశేఖర్ డిఫెన్స్ కాలనీ నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాపిడోకు చెందిన ఆటో నెంబర్ టీజీ 26టీ 2030ను బుక్ చేసుకొని ఈసీఐఎల్ చౌరస్తాలో దిగి వెళ్లిపోయాడు. దిగిన తరువాత చంద్రశేఖర్ తన బ్యాగ్‌ను ఆటోలో మర్చిపాయినట్టు గ్రహించి వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దీంతో కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ డీఐ వెంకటేశ్వర్లు, డీఎస్ఐ సునీల్‌లు కలిసి ర్యాపిడో అథారిటీ అధికారులతో చర్చించి ఆటో డ్రైవర్‌ను కనుగొని బ్యాగ్‌ను గుర్తించి బాధితుడు చంద్రశేఖర్‌కు బ్యాగ్‌ను అందజేశారు. బ్యాగ్‌లో 10 తులాల బంగారు నగలతో పాటు పలు విలువైన పత్రాలను ఉన్నట్లు గుర్తించి ఆటో డ్రైవర్‌కు వేయి రూపాయాల నగదు పురస్కారం అందజేశారు.

## హశీష్ ఆయిల్ పట్టివేత

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): నిషేధిత హశీష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను ఆబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.61లక్షల విలువచేసే 81గ్రాముల హశీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్టీఎఫ్ ఎస్ఐ బాలరాజు కథనం ప్రకారం...విజయవాడకు చెందిన అరవింద్ నగరంలోని పలువురికి హశీష్ ఆయిల్ సరఫరా చేస్తాడు. ఇందులో భాగంగా నగరానికి చెందిన సాయి వివేక్ గ్రాము హశీష్ ఆయిల్‌ను రూ.1000చొప్పున అరవింద్ వద్ద కొనుగోలు చేసి, మార్కెట్‌లో గ్రాము ఆయిల్ రూ.1500నుంచి రూ.2000చొప్పున విక్రయిస్తాడు. సాయి వివేక్ తన అనుచరులైన అతుల్‌సింగ్, సాలేం రాజులతో కలిసి స్థానికంగా హశీష్ ఆయిల్ విక్రయాలకు పాల్పడుతున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ పోలీసులు సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టి కాలనీలో హష్ ఆయిల్ విక్రయిస్తున్న సాయి వివేక్, అతుల్‌సింగ్, సాలేం రాజులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.61లక్షల విలువ చేసే 81గ్రాముల హశీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితులను పట్టుకున్న వారిలో ఎస్ఐ సంధ్య, కానిస్టేబుళ్లు యాదగిరి, మహేష్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## సైబర్ పోలీసులకు పృథ్వీరాజ్ ఫిర్యాదు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12(నమస్తే తెలంగాణ): తాను ఒక నటుడిగా సినిమా ఫంక్షన్ వేదికపై మాట్లాడిన మాటలను వైసీపి సోషల్ మీడియా టార్గెట్ చేశాయని ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ అన్నారు. గత రెండురోజులుగా తనను సోషల్ మీడియాలో తీవ్ర వేధింపులకు గురిచేస్తూ నా ఫోన్ నెంబర్ వైసీపీ సోషల్ మీడియా గ్రూపులో పెట్టి సుమారు 1800 కాల్స్ చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం అనిల్ అనే పేరుతో పోస్టులు పెట్టిన వ్యక్తిపై ఆధారాలతో సహా సైబర్ క్రైమ్ పోలీసులకు పృథ్వీరాజ్ ఫిర్యాదు చేశారు. తన భార్యను, తల్లిని, పిల్లలను తిట్టించారని, వారి వేధింపులకు తాను హాస్పిటల్‌లో చేరానని పేర్కొన్నారు. తనను వేధించిన వారిపై కోటిరూపాయల పరువు నష్టం దావా వేస్తానని ఆయన అన్నారు.

## స్కూటీపై వెళ్తుండగా.. లారీ ఢీకొని

మమత (ఫైల్)

మూసాపేట్, ఫిబ్రవరి 12 : ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం ఓ యువతి ప్రాణాలు తీసింది. కూకట్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం పదకొండున్నర గంటల సమయంలో మూసాపేటకు చెందిన మమత(17) తన స్నేహితుడైన నరేశ్ తో కలిసి స్కూటీపై మూసాపేట్ నుంచి కూకట్‌పల్లికి ప్రయాణిస్తున్నది. కాగా మూసాపేట వై జంక్షన్ వద్ద ఓ లారీ అతి వేగంగా వచ్చి స్కూటీని వెనకనుంచి ఢీ కొట్టింది ఈ ఘటనలో బైక్ నడుపుతున్న నరేశ్‌తో పాటు వెనక కూర్చున్న మమతకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మమత మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాణం తీసిన మస్కిటో కాయిల్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12: పొగతో వృద్ధురాలు ఊపిరి అడక దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. భవానీనగర్‌కు చెందిన అనసూయ(82) పక్షవాతంతో బెడ్‌లో ఉండి చికిత్స తీసుకుంటున్నది. అనసూయను చూసుకోవడానికి కేర్ టేకర్‌ను పెట్టారు. దోమల నివారణ కోసం సోమవారం రాత్రి కేర్ టేకర్..అనసూయ పరుపు పక్కన మస్కిటో కాయిల్ ను పెట్టాడు. అయితే మస్కిటో కాయిల్‌తో వృద్ధురాలు పడుకున్న పరుపుకు నిప్పు అంటుకుని గదిలో పొగ నిండింది. పొగ బయటికి రావడంతో పక్కలో ఉన్న వారు చూసి పోలీసులకు తెలిపారు. వెంటనే వారు వచ్చి వృద్ధురాలిని చికిత్స కోసం లాలాగూడలోని రైల్వే దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అనసూయ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 27 వారాల గర్భవతికి.. ప్రాణాపాయం తప్పించిన నిలోఫర్

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 12. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భవతికి అరుదైన చికిత్స అందించి నిలోఫర్ వైద్యులు ఆమె ప్రాణాన్ని కాపాడారు. నిలోఫర్ దవఖాన సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ కు చెందిన వి. కవిత(35) ఫిబ్రవరి 1వ తేదీన రక్తస్రావంతో నగరంలోని ఓ ప్రైవేట్ దవఖాన నుండి నిలోఫర్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వచ్చింది. అయితే 27 వారాల గర్భవతి అయిన కవిత ప్లాసెంటా పర్కెట్రా విత్ బ్లాడర్ ఇన్వెన్షన్ అనే అరుదైన ప్రాణాపాయ పరిస్థితితో ఉన్నట్లు నిలోఫర్ వైద్యులు గుర్తించారు. నీలోఫర్‌లో ఫిబ్రవరి 10వ తేదీన ఎలక్షన్ ఎలెక్టివ్‌హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్ మూత్రాశయం మీద ఉన్న చీలికలను యూరాలజిస్ట్ సరి చేశారు. ఈ క్రమంలో ఆమెకు 30 ప్యాకెట్ల రక్తాన్ని అందించారు. కాగా కవిత ఒక కిలో బరువున్న మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువును అత్యవసర విభాగంలో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు రవికుమార్ వివరించారు. తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఈ అరుదైన సంక్లిష్టమైన శస్త్రచికిత్సలో నిలోఫర్ గైనకాలజిస్టు, యూరాలజిస్టు వైద్యులు పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారని సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు.

## టప్పాచబుత్రలో ఉద్రిక్తత

కార్వాన్, ఫిబ్రవరి 12 : శివాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు మాంసం వేయడంతో టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని నటరాజ్‌నగర్, జిర్రా రోడ్డులో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే పోలీసులు అప్రమత్తమై రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని నటరాజ్ నగర్, జిర్రా ప్రధాన రోడ్డులో హనుమాన్ ఆలయం నెలకొని ఉన్నది. ఈ ఆలయంలో రెండు శివాలయాలు కూడా ఉన్నాయి. బుధవారం ఉదయం పూజ చేసేందుకు వచ్చిన ఓ భక్తురాలు ఆలయంలోని శివలింగం పై గో మాంసం పడి ఉన్నట్లు గమనించింది. వెంటనే పూజారికి, స్థానికులకు విషయం తెలపడంతో ఈ విషయం పోలీసులతో పాటు స్థానికంగా ఉన్న భక్తులకు, హిందూ సంఘాలకు తెలిసింది. వెంటనే అటు పోలీసులు, ఇటు హిందూ సంఘాలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్నారు. కుల్సుంపురా ఏసీపీ మహ్మద్ మునావర్, టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు తమ సిబ్బందితో కలిసి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో శివాలయంలో దుండగులు వేసిన గో మాంసం ముద్దను అక్కడి నుండి తరలించారు. సమాచారం అందుకున్న సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్, అడిషనల్ డీసీపి ఇక్బాల్ సిద్దిఖీ, ఏసీపీ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌లతో పాటు గుడిమల్కాపూర్, ఆసిఫ్‌నగర్, షాహినాయత్ గంజ్, మంగళ్‌హాట్, కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌లకు చెందిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

## కుటుంబ సభ్యులకు పార్థివ దేహాల అప్పగింత

బన్సీలాల్ పేట్, ఫిబ్రవరి 12 : మహా కుంభమేళా నుంచి తిరిగి వస్తున్న నగరానికి చెందిన ఏడుగురు మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. వారి మృతదేహాలను బుధవారం గాంధీ ఆస్పత్రి మార్చురీ వద్దకు తీసుకుని వచ్చారు. ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మృతుల కుటుంబాలకు ఆయా మృతదేహాలను అప్పగించారు. ఉచిత పార్థివ దేహ వాహనంలో వారి స్వగృహాలకు తరలించారు. అందులో నాచారంకు చెందిన శశికాంత్ (38), మల్లారెడ్డి (60), సంతోష్ కుమార్ (47), రవికుమార్ (60), బాలరాజు (31), తార్నాక కు చెందిన ప్రసాద్ (54), సైదాబాద్ కు చెందిన ఆనంద్ కుమార్ (47) ఉన్నారు. కాగా మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు బుధవారం గాంధీ ఆస్పత్రి మార్చురీ వద్దకు వెళ్లారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాత పడడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు.

# ఘరానా మోసగాళ్లు అరెస్ట్

### పార్ట్‌టైమ్ జాబ్ ఇన్వెస్ట్ మెంట్ పేరుతో మోసం

### రూ.25.36లక్షలు మోసపోయిన బాధితుడు

### రూ.43.36లక్షలు కోల్పోయిన మరో వ్యక్తి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ జాబ్ ఇన్వెస్ట్ మెంట్ పేరుతో ఆన్‌లైన్‌లో మోసం చేస్తున్న ఇద్దరు కేటుగాళ్లను రెండు వేర్వేరు సంఘటనల్లో సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి పల్నాడు జిల్లాకు చెందిన పగడాల ఉమామహేశ్, హైదరాబాద్‌కు చెందిన నవీన్ అనే ఇద్దరు ఘరానా మోసగాళ్లు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులను మోసం చేసి రూ.70లక్షలు కొట్టేశారు. దేశవ్యాప్తంగా 87 కేసుల్లో నిందితుడుగా ఉన్న నవీన్ తెలంగాణలోనే 14 కేసుల్లో నేరస్తుడిగా ఉన్నాడు. నిందితుడి నుంచి ఒక మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి నవీన్ చేతిలో ఆన్‌లైన్ మోసానికి గురై రూ.25.36లక్షలు కోల్పోయారు. బాధితుడికి గూగుల్ మ్యాప్స్ రివ్యూలతో కూడిన పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ చేస్తూ వాట్సప్ మెసేజ్ వచ్చింది. అదినిజమేనని భావించిన బాధితుడు దానిపై ఆరా తీశాడు. నవీన్ రెండు గూగుల్ మ్యాప్ లింక్‌లను షేర్ చేసి వాటిని రేట్ చేసి స్క్రీన్‌షాట్లను తీసి పంపమని సూచించాడు. ఆ తర్వాత టెలిగ్రామ్ ఐడిని ఇచ్చి బ్యాంక్ ఖాతా వివరాలను తీసుకున్నాడు. తక్కువ సమయంలో పెట్టుబడి ద్వారా ఎక్కువ లాభాన్ని పొందవచ్చంటూ ఒక వెబ్‌సైట్ లో నమోదు చేసుకోమని బాధితుడిని ఒప్పించాడు. నవీన్ మాటలు నమ్మిన బాధితుడు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నాడు. ట్రేడింగ్ మరియు పెట్టుబడికి సంబంధించిన సూచనలు ఫాలో అవుతూ టెలిగ్రామ్‌లో నవీన్ ఇచ్చిన బ్యాంక్ ఖాతాలు మరియు యూపిఐ ఐడిలకు డబ్బులు బదిలీ చేశాడు. కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టిన తర్వాత బాధితుడు తన నిధులను విత్‌డ్రా చేసుకోవాలని చూస్తే అవి విత్‌డ్రా కాలేదు. మరిన్ని డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో బాధితుడు తాను మోసపోయానని గ్రహించి సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌పోలీస్ సతీశ్‌రెడ్డి నేతృత్వంలో ఎస్ సురేశ్, పిసిలు రాజేశ్, మల్లేశంలు ఈ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. మరో కేసులో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి ఉమామహేశ్ నుంచి గోల్డ్‌మన్ సాక్స్ గోల్డ్ ఫైనాన్షియల్ లిమిటెడ్‌లో పనిచేస్తున్నానని ఆర్థిక వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలంటూ ఫేస్‌బుక్‌లో రిక్వెస్ట్ పంపారు. యూజర్‌ఐడి, పాస్‌వర్డ్ ఉపయోగించి వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించాడు. బాధితుడు వెబ్‌సైట్‌లో తన మొదటి పెట్టుబడిగా పది నలభైవేలు బదిలీ చేశాడు. వెబ్‌సైట్ లాభాల్లో కొంత భాగాన్ని విత్ డ్రా చేసుకోవడానికి అవకాశమివ్వడంతో బాధితుడు ఆ సైట్ నిజమైందేనని నమ్మాడు. మొత్తం రూ.43,36,146 వివిధ బ్యాంక్ ఖాతాల్లో వివిధ మొత్తాల్లో డిపాజిట్ చేశాడు. తన ఎమౌంట్‌ను విత్ డ్రా చేసుకోవాలని ప్రయత్నిస్తే రిస్క్ ఫీజు, ఎక్స్‌ఛేంజ్ ఫీజ్ అంటూ అదనపు డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఇన్‌స్పెక్టర్ సీతారాములు,ఎస్ఐ భవాని, ఏఎస్ఐ వెంకటేష్, పిసిలు అబ్జర్, ప్రియాంక, ప్రతాప్‌లు ఈ కేసును ఛేదించారు. ఈ రెండు కేసుల్లో నిందితులను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**OLD AGE HOME**

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

**TOURS & TRAVELS**

★ మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

**MULTIPLE EARNINGS**

★ Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

**WATER PROOFING**

★ శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

**GOLD FINANCE**

★ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్. NT-337308-All

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

**PLOT FOR SALE**

★ HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్... 6304274859. NT-326649

★ Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-329085

**PLOT FOR SALE**

★ శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర।। 9396882299. NT-329051

★ ఘట్‌కేసర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద ఉన్న ఔషాపూర్ వద్ద HMDA Plots గజం: 15,500/- రూ.లకే 80% లోన్‌తో కలవు. కొండమడుగులో HMDA Plots గజం: 11,999/- రూ.లకే. Ph: 9704695889. NT-330555

**LEASE / RENT**

★ 5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-326650

**WANTED**

jobs Apply Now!

★ సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★ Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921. NT-329086

★ నేడే మెగా Job మేళా Kidsfly Mall 175 మంది సేల్స్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, HR డ్రైవర్స్, హెల్పర్స్, సెక్యూరిటీస్. 15K – 25K వసతి. 9849225991, 7396445991. NT-329209

**WANTED SECURITY GUARDS**

★ అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

**CHANGE OF NAME**

★ I, KOTTHAPALLI SIVA NAGAMANI, D/o. K.Satyanarayana, W/o. Tripuraneni Satish, R/o. Flat No. G4, Akshitha Residency, Road No. 7, Sri Sai Balaji Enclave, Near NRI Junior Kalasala, Mallampet, Medchal-Malkajgiri Dist., Telangana-500 090. I am Changing to My Maiden Name from TRIPURANENI SIVA NAGAMANI to KOTTHAPALLI SIVA NAGAMANI for all future purposes. NT-329041

★ I, LAKANAM RATNA KUMARI, D/o. Lakanam Brahmeswarao, Residing in Hyderabad. Changed My Father's Name Misprinted in My Passport as BRAMHESWARAO LAKANAM, Affidavit No: 543613, Dt: 12-02-2024. NT-329038

★ My Son, SURA TISHYA RAKSHIT, S/o. Sura Srishailam, shall henceforth be known as SURA ABHIIRAM, S/o. Sura Srishailam for the purpose of correction of wrong entries occurred in Aadhar Card due to parental mistakes. NT-329039

**CHANGE OF NAME**

★ I, PRIYANKA ARJUN PAWAR, R/o. 10-5-34, Flat No. 302, Raaga Apartment, Masab Tank, Hyderabad, have Changed My Name to PRIYANKA PAWAR SIRIGIRI for all purposes. NT-42571

★ I, VENKATESHA, S/o. Nagaiah, have Changed My Name to KANDUKAM VENKATAIAH, vide Affidavit Dt: 01-02-2025 sworn before Notary Syed Faquruddin. NT-42546

★ I, KOLLURU MURALI MOHAN, S/o. KOLLURU MUNIVELU MUDALIAR, R/o. LIG No.75, 1st Floor, Dharmareddy Colony, Phase-2, Near Anil Diabetes Center, Hyder Nagar, Kukutpally, Medchal-Malkajgiri Dist. Hereby inform that My Father's Name in My Aadhar KOLLURU MUNIVELU MUDALIAR. And as per My Passport MUNIVEL KOLLURU. Both Names are belongs to My Father's only. NT-330558

★ I, ANJAMMA, D/o. Dastaiah, have Changed My Name to KANDUKAM LEELA, vide Affidavit Dt: 01-02-2025 sworn before Notary Syed Faquruddin. NT-42568

**LOST**

★ I, SANDHYA RANI, Wife of Sri S.Rajesh, Aged about 43 years, Occupation: House Wife, Resident of H.No. 9-3-654, Regimental Bazar, Secunderabad-500 025. I have Lost My Sale Deed Doct. No. 5294/1981, while travelling from Ramanthapur to Uppal. If found, pls. Contact me on: 9247307990. NT-337309

★ I, JAMILI TARUN SAI NATH, S/o. Jamili Sesha Krishna Babu, R/o. Sai Ganga Nilayam Apts., Nehru Nagar, Ramanthapur, Hyd. Lost My Original Passport Document No: X6453622, while shifting My House. If anyone found, please Contact: 7780389218. NT-329040

★ I, SABBI NARAHARI RAO, S/o. Late Sabbi Balaiah, R/o. H.No. 16-11-163, Teegalaguda, Malakpet, Hyderabad-36, T.S. has Lost My Original Passport No: E2995713, while shifting House from within Teegalaguda, Malakpet. If anyone found, please Cont: +91 70130 85411. NT-330468

★ I, PASHAM GOPINATH, S/o. Pasham Nageswara Rao, R/o. Flat No. 1201, 2/92, D-Block, Frontline Seven, Kokapet Vill, Narsingi, Gandipet Mndl., R.R. Dist-75. Lost My Original Passport No: U7387929, while shifting My House from Alkapur Township to Kokapet. If anyone found, pls. Cont: 9100365391. NT-327488

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

| | |
|---|---|
| దిల్‌సుఖ్‌నగర్ | 9182777805 |
| మల్కాజిగిరి, E.C.I.L | 9182777125 |
| ఉప్పల్, తార్నాక | 9182777209 |
| L.B.నగర్, వనస్థలిపురం | 9182777808 |
| అమీర్‌పేట్, మెహిదీపట్నం | 9182777126 |
| B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ | 9182777204 |
| కూకట్‌పల్లి, బాలానగర్ | 9182777205 |